**ఢిల్లీ డైలాగ్ VII – 'ASEAN-ఇండియా : 2015 తరువాయి కార్యక్రమ ప్రణాళి రచన '**

**(11-12 మార్చ్, 2015)**

మార్చ్ 10, 2015

1. ASEAN-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి మరియు ASEAN-భారత్ బంధములోని అన్నీ అంశాలపై కూలంకషంగా చర్చించడానికి జరిగే వార్షిక 1.5 చర్చా ప్రక్రియ ఈ ఢిల్లీ డైలాగ్.
2. ఢిల్లీ డైలాగ్ యొక్క ఏడవ సమావేశం 11 మరియు 12 మార్చ్ 2015 లలో న్యూ ఢిల్లీ లోని ఒబెరాయ్ హోటల్ మరియు IDSA లలో జరగనున్నది. రెండు రోజుల పాటు జరిగే చర్చలలో, ఇరు పక్షాల నుండి రాజనైతిక నాయకులు, విధానాలను రూపొందించే వారు, ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, వ్యాపారవేత్తలు, మేధావులు మరియు విద్యావేత్తలు పాల్గొనున్నారు.
3. DD VII భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ, ఇనిస్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలెసెస్ (IDSA), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రి (FICCI), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ (ICWA), ఇనిస్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఆసియన్ స్టడీస్, సింగపూర్ (ISAS), SAEA గ్రూప్ రిసర్చ్, సింగపూర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్, మలేషియా (ISIS), ASEAN-ఇండియా సెంటర్, న్యూ ఢిల్లీ, ఎకనామిక్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ASEAN అండ్ ఈస్ట్ ఆసియా (ERIA), జకార్తా, ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటి అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్, థాయిలాండ్ వారి సౌజన్యముతో మరియు ఇండియన్ కౌన్సిల్ ఫర్ రిసర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ICRIER), కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రి (CII), అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రి ఆఫ్ ఇండియా (ASSOCHAM), అల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ (AIAI), ముంబై మరియు ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, కలకత్తా వారి మద్దతు తో నిర్వహిస్తున్నది.
4. సమావేశము యొక్క ఈ సంవత్సరం నేపధ్య అంశము 'ASEAN-ఇండియా : 2015 తరువాయి కార్యక్రమ ప్రణాళి రచన '. ఢిల్లీ డైలాగ్ VII మూడు భాగాలుగా విభజించబడింది –

ప్రారంభ, వాణిజ్య మరియు అకడెమిక్. ప్రారంభ సెషన్ ను మార్చ్ 11, 2015 సాయంత్రం విదేశాంగ మంత్రి నిర్వహిస్తారు. విదేశాంగ మంత్రి కీ నోట్ ప్రసంగము చేస్తారు.

5. సమావేశములో పాల్గొంటామని ఖరారు చేసిన వారిలో థాయిలాండ్ ఉప ప్రధాన మంత్రి మరియు విదేశాంగ మంత్రి, HE జనరల్ తనసాక్ పటిమప్రగోన్, కంబోడియా విద్యా, యువత మరియు ఆటల మంత్రి HE డా. హాంగ్ చూవోన్ నరోన్, ఇండోనేషియా ఉప విదేశాంగ మంత్రి, HE Mr ఏ. ఎం. ఫచిర్, మయన్మార్ ఉప విదేశాంగ మంత్రి, HE Mr యూ తీన్ ఊ ల్విన్, ASEAN సచివాలయ డిప్యూటీ సెక్రెటరీ జనరల్, HE డా. AKP మొచ్తన్, లావోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ అఫైర్స్ డైరెక్టర్ జనరల్, HE Mr యోంగ్ చంతలంగ్సి, బ్రూనై దారుసలామ్ విదేశాంగ మరియు వాణిజ్య మంత్రాలయములో పెర్మనెంట్ సెక్రెటరీ HE దాతో పాదుకా హాజీ ఎర్వ్యాన్ బిన్ పెహిన్ యూసోఫ్ , మలేషియా విదేశాంగ శాఖలో డిప్యూటీ సెక్రెటరీ జనరల్ HE దాతో రాంలాన్ ఇబ్రాహిం, సింగపూర్ విదేశాంగ శాఖ లో డిప్యూటీ సెక్రెటరీ (ఇంటర్నేషనల్) HE Mr సైమన్ వోంగ్, ఫిలిప్పీన్స్ ఉన్నత విద్యా కమిషన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, HE Mr అట్టి జూలితో డి. విట్రియోలో, మరియు భారత్ లోని వియత్నాం రాయబారి HE Mr Hon. టోన్ సింహ్ తంహ్ వున్నారు.
6. 'భారత్ మరియు ASEAN ల మధ్య కనెక్టివిటీ ని నిర్మించడం' మరియు 'భారత్-ASEAN ల వ్యూహాత్మక భాగస్వామ్యపు భవిష్యత్తు దిశానిర్దేశం' వంటి అంశాలపై ప్రసంగాలు మరియు పానెల్ చర్చలు వుంటాయి. కనెక్టివిటీ థీమ్ క్రింద, ASEAN కు వంతెన లా వుండటములో మరియు భారత ఆక్ట్ ఈస్ట్ విధాన అభివృద్ధి లో భారత ఈశాన్య రాష్ట్రాల పాత్ర ఎంత కీలకమో అన్న అంశాన్ని చర్చించటానికి ఈశాన్య రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఆహ్వానించబడ్డారు. మణిపుర్ ముఖ్యమంత్రి, శ్రీ ఒక్రమ్ ఇబోబి సింగ్, మేఘాలయ ముఖ్యమంత్రి, డా. ముకుల్ సంగ్మా, నాగాల్యాండ్ ముఖ్యమంత్రి, శ్రీ టి. ఆర్ . జెలియాంగ్ మరియు అస్సామ్ ప్రణాళిక మరియు అభివృద్ధి మంత్రి మిస్. అజంతా నేయోగ్ పాల్గొంటున్నారు.
7. మొదటిసారిగా, DD VII లో వాణిజ్యము కొరకే ఓ సెషన్ మార్చ్ 11, 2015 న జరుగుతుంది. ASEAN సచివాలయ డిప్యూటీ సెక్రెటరీ జనరల్, HE డా. AKP మొచ్తన్ ఈ బిజినెస్ సెషన్ లో కీ నోట్ ప్రసంగం చేయగా, రెండు సేషన్లు - మెక్ ఇన్ ఇండియా యోజనలో ASEAN

పాల్గొనుట మరియు ప్రాంతీయ తయారీ నెట్వర్క్ మరియు వాల్యూ చైన్స్ అనుసంధానం పై దృష్టి తో "ASEAN ఆర్థిక సమూహం : ASEAN మరియు భారత సంస్థలకు ప్రయోజనాలు" అనే సెషన్ మరియు "భవిష్యత్తు ఆర్థిక సహకారాన్ని ట్రేడ్ ఇన్ సర్వీసెస్ ముందుకు తీసుకువెళ్తుందా : భారత్ & ASEAN అభిప్రాయాలు" అనే సెషన్ అభిప్రాయాలు పంచుకోటానికి జరుగుతాయి.

8. అకడెమిక్ సెషన్ మార్చ్ 12, 2015 న న్యూ ఢిల్లీ లోని ఇనిస్టిట్యూట్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలెసెస్ లో నాలుగు సేషన్లుగా – జియోపొలిటికల్, సోషియో-కల్చరల్, ఎకనామిక్ ఇస్యుస్ మరియు ద వే ఫార్వార్డ్ – జరుగుతుంది. మారీటైమ్ సెక్యూరిటి, సైబర్ సెక్యూరిటి, నాలెడ్జ్ సొసైటీల నిర్మాణం, పరస్పర డిగ్రీల గుర్తింపు తో సహ విద్యా మరియు నైపుణ్య అభివృద్ధి, ప్రజల మధ్య బంధాలను మరియు సాంస్కృతిక బంధాలను పటిష్టం చేయడం, ప్రాంతీయ తయారీ నెట్వర్క్ మరియు వాల్యూ చైన్స్ అనుసంధానం, మౌలికసదుపాయలు మరియు కనెక్టివిటీ, శక్తి మరియు ASEAN-భారత్ సంబంధాలకు భవిష్య దిశానిర్దేశం తో పాటు ముందుకు దారి వంటి అంశాలపై ప్రముఖ వ్యక్తులు చర్చలు జరుపుతారు. భవిష్యత్తులో ASEAN-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడంపై ఈ చర్చల దృష్టి వుంటుంది.
9. ఢిల్లీ డైలాగ్ VII తరువాత 14 మార్చ్ 2015 న 17 వ ASEAN-భారత్ ఉన్నతాధికారుల సమావేశం జరుగుతుంది అందులో ASEAN మరియు భారత అధికారులు, 12 వ ASEAN-భారత్ సదస్సు లోని నిర్ణయాల అమలు మరియు 2016-2021 కై తదుపరి ASEAN-భారత్ సహకార కార్యాచరణ ప్రణాళి రూపురేఖల పై చర్చలతో సహ భారత్-ASEAN వ్యూహాత్మక భాగస్వామ్యపు అన్నీ అంశాలను చర్చిస్తారు.
10. మార్చ్ 11, 2015 న జరిగే ప్రారంభ సెషన్ మరియు మార్చ్ 12, 2015 న జరిగే నాలుగు అకడెమిక్ సేషన్ల లైవ్ వెబ్ కాస్ట్ అందుబాటులో వుంటుంది.

న్యూ ఢిల్లీ
మార్చ్ 10, 2015